Visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి...
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం, 23 అక్టోబర్ 2024
పేజీలు : 07






# స్మార్ట్ బజార్ లో నయా మోసం.....

- తూకంలో అవకతవకలు
- బియ్యం సంచులపై అర్ధకిలో నుండి కిలో మాయం...
- లేబుల్లో ఒక రేటు. కంప్యూటర్ బిల్లులో ఇంకో రేటు.
- ఏంటని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానం ఇచ్చిన స్టోర్ మేనేజర్
- సామాన్యులకు మోసం చేస్తున్న బాన్సువాడ లోని స్మార్ట్ బజార్....

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

తూకంలో అవకతవకలకు పాల్పడుతూ రిలయన్స్ స్మార్ట్ బజార్ కి వస్తున్న వినియోగదారులకు మోసం చేస్తున్న సంఘటన బాన్సువాడ లో వెలుగు చూసింది. సంవత్సరం క్రితం బాన్సువాడ లో రిలయన్స్ స్మార్ట్ బజార్ ఏర్పడుతుందంటే పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఏ వస్తువైన తక్కువకే వస్తుందని సంబరపడ్డారు. అదే అదునుగా భావించి కొత్త కొత్త ఆఫర్లను చూపుతూ, తూకంలో అవకతవకలు చేస్తూ, వినియోగదారులను మోసం చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. అలాగే ప్రతి వస్తువుపై డిస్ప్లేలో ఒకరేటు చూపుతూ కంప్యూటర్ బిల్లింగ్ లో ఇంకో రేట్ ఉంటుంది. అదంతా కూడా వినియోగదారుడు గమనించక నిండా మోసపోతున్నాడు. వివరాల్లోకి వెళ్తే బాన్సువాడ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి సోమవారం బియ్యం సంచి ( 26 కిలోలు) కొనుగోలు చేశారు. ఎందుకో అనుమానం వచ్చి ఇది 26 కిలోలు ఉండదని, ఈ బియ్యం బస్తాను ఒకసారి తూకం వేయాలి అని కోరగా అదే స్మార్ట్ బజార్ లో తూకం వేశారు. అప్పుడు అందులో 26 కిలోలకి బదులు 25.5 కిలోలు వచ్చింది. 500 గ్రాములు ఎందుకు తగ్గింది అని నిలదీయగా పొంతన లేకుండా సమాధానం ఇస్తూ ఆ వెయిట్ మెషిన్ పని చేయడం లేదు అని దాదాపు గంట పాటు కొనుగోలుదారుడిని విస్మయానికి గురిచేశారు. ఇదంతా చూసి తను మోసపోయానాని గ్రహించిన వినియోగదారుడు సూర్య ప్రతినిధి కి విషయమంతా చరవాణి లో తెలుపగా, వెంటనే స్మార్ట్ బజార్ కి వెళ్లి స్టోర్ మేనేజర్ కి సూర్య ప్రతినిధి ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలతో తప్పించుకునే ప్రయత్నం చేశారు. కొనుగోలు చేసిన బియ్యం సంచిని మరోసారి తూకం వేయాలని కోరితే పెద్ద వెయింగ్ మెషిన్ ఒక్కటే ఉందని, కానీ అది పని చేయడం లేదని సమాధానం ఇచ్చారు. మరి బయట తూకం వేసి చూపిస్తాం అంటే ఎక్కడ ఈ బండారం బయటపడుతుందో అని భావించి ఆ బియ్యం సంచి ఇప్పుడు లేదు. కావాలంటే ఎవరికీ ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండి అని సమాధానం ఇచ్చారు. మరి పని చేయని తూకం మెషిన్ పైనే రైతుల నుండి తెచ్చిన కూరగాయలను తూకం వేస్తున్నారు. అంటే ఇటూ రైతులకు, అటు కస్టమర్లను నిండా ముంచుతున్నారు అని అర్థం అవుతుంది. ఇక్కడ ఒక్కొక్క వెయింగ్ మెషిన్ లో ఒక్కొక్క రకంగా కొలతలు చూపిస్తున్నాయి. ఇప్పటికైనా మెట్రాలజీ అధికారులు స్పందించి బాన్సువాడ లోని స్మార్ట్ బజార్ లో తనిఖీలు నిర్వహించి తూకం కొలతల్లో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డ...

## గత ప్రభుత్వంలాగే రేవంత్ ప్రభుత్వం - అర్బన్ ఎమ్మెల్యే ఆరోపణ

**నిజామాబాద్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరా మోసం చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అంటూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ ఆరోపించారు. మంగళవారం బిజెపి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని, ఇందిరమ్మ ఇండ్లు దేవుడెరుగు కనీసం కట్టిన ఇళ్ళైన బాగు చేసి అర్హులైన వారికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. లేని పక్షాన అర్హులతో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతాం ఎమ్మెల్యే హెచ్చరించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి మాటలు పాల మీద పొంగులాగే ఉన్నాయని ఏద్దేవా చేసారు. మంత్రి నిజామాబాద్ పర్యటన సందర్భంగా దసరా లోపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు నెలాఖరికి 3500 నుండి 4వేలు ఇస్తాంటున్నారని, డిసెంబర్ 9న సోనియమ్మ జన్మదినం అంటారేమోనని ఏద్దేవా చేసారు.



రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ 2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయలేదన్నారు. వాన కాలం పంట వేసిన రైతన్నలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మోర్తాడ్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

మోర్తాడ్ మండలం పరిధి గాండ్లపేట్ గ్రామ శివారులో గల పెద్దవాగు బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ ఐ విక్రమ్ ప్రకటన ద్వారా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయలతో రక్తం మడుగులో కొట్టుమిట్టడుతున్న విషయాన్ని రోడ్డు పై వెళ్లే వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్ ఐ సంఘటన స్థలానికి చేరుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెంసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఎవరికైనా మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలిసిఉంటే మొబైల్ నెంబర్ 87126 59867, 87126 59768 లకు తెలపాలని ఎస్ ఐ విక్రమ్ ప్రకటనలో తెలియజేశారు.



## ప్రమాదవశాత్తు చెరువులో కాలుజారి వృద్ధురాలి మృతి

బిక్కనూర్, అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్



ప్రమాదవశాత్తు చెరువులో కాలు జారి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని బొబ్బిలి చెరువులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు జరిపిన వివరాల ప్రకారం మండలంలోని తిప్పపుర్ గ్రామానికి చెందిన జుర్రిగల దుర్గమ్మ (65) అనే వృద్ధురాలు గత కొంతకాలంగా మతిస్థిమితం తప్పి బిక్కనూర్ లో ఉన్న తన కూతురు వద్దకు వచ్చింది. కాగా బహిర్భూమి కోసం బొబ్బిలి చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపా. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## స్కూల్ బస్ ఢీకొని ఇద్దరికీ త్రీవ గాయాలు

భీమ్‌గల్, అక్టోబర్22, సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ మండల కేంద్రానికి చెందిన ప్రవేట్ పాఠశాలకి చెందిన బస్ గొనుగొప్పుల నుండి భీమ్‌గల్ వైపు అతి వేగంగా వెళ్తుండగా ఎదురుగా బైక్ పై వస్తున్న గోనుగొప్పుల గ్రామానికి చెందిన కే.రాజు, విఠల్ లను ఢీకొట్టడంతో ఇద్దరికీ బలమైన రక్త గాయాలు అయ్యాయి. దీంతో ఈ ఇద్దరినీ చికిత్స నిమ్మితం హాస్పిటల్ కి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.మహేష్ ప్రకటన ద్వారా తెలిపారు.

## కొనుగోలు కేంద్రంలో రాళ్ల తొలగింపు

లింగంపేట్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట తండాలో వరి కొనుగోలు కేంద్రం కోసం మంగళవారం రాళ్లు చెత్తాచెదర ఉండడంతో ట్రాక్టర్ తో చదను చేయించమని లింగంపేట్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ తెలిపారు.తండాలోని రైతుల కోరిక మేరకు చెత్తాచెదారం రాళ్లను తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, చందర్, నియోజకవర్గ కార్యదర్శి మతుర గోవింద్, గ్రామ అధ్యక్షులు రవి,రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన
## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా

ఎల్లారెడ్డి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్, అడవి లింగాల్ గ్రామాల్లో మంగళవారం కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా ఆధ్వర్యంలో చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా మాట్లాడుతూ., కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 పథకాలను అందరికీ అందే విధంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్, సామెల్, కుడుములు సత్యం, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ నాగరాజు, మాజీ సొసైటి చైర్మన్ బోస్ల సాయిలు, సంజీవ్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపైనే కొండంత ఆశ..

♦ వారసుల ఉద్యోగాల కోసం ఎదురుచూపులు..

♦ 14 నెలలుగా పోరాడుతున్న 55 టు 61 వీఆర్ఏలు.







నిజామాబాద్ డెస్క్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 81,85 వల్ల 55 టు 61 వయసు కలిగిన పూర్వ వీఆర్ఏలకు తిప్పలు తప్పడం లేదనే చెప్పుకోవాలి.ఇప్పటికే ఎలాంటి ప్రయోజనం పొందకుండా సుమారు 800 మంది పూర్వ వీఆర్ఏలు పదవి విరమణ పొందారు. నెల జీతం తీసుకోకుండా ఆర్థిక ప్రయోజనం లేకుండా రిటైర్మెంట్ అవుతుండడంతో దళిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గత 14 నెలలుగా వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే డిమాండ్ తో పోరాటం చేస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన ఆయన అన్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో పాటు బిజెపి, సిపిఎం పార్టీల నాయకులను కలిసి తమ గోడును వినిపిస్తున్నారు. అంతేకాకుండా ట్రెస్సా నాయకులను, సీసీఎల్ఏ ఉన్నత అధికారులను కలిసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కరుణించి 55 టు 61 వీఆర్ఏల కుటుంబాల్లో వెలుగు నింపు తుందని గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. సమస్యలను పరిష్కరించే ప్రజా ప్రభుత్వం వీఆర్ఏలను ఆదుకుంటుందని కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీఆర్ఏల వినతులను పరిగణంలోకి తీసుకోవాలని వేడుకుంటున్నారు.

**జీవోలు తెచ్చిన తంటా...** వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ రద్దు అనంతరం గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 81,85 వల్ల వీఆర్ఏలు చెల్లాచెదురయ్యారు. 55 టు 61 సంవత్సరాల వయసు లోపు, 61 సంవత్సరాల వయసు పైబడిన వారుగా విడిపోయారు. అనాలోచితమైన జీవో లతో దళిత కుటుంబాలు చిన్నభిన్నమయ్యాయి. పదోన్నతులు పొందిన నెల రోజుల్లోనే రిటైర్మెంట్ అయిన సందర్భంగా ఉన్నాయి. ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ చేయడంతో వారి ఆవేదన వర్ణనాతీతంగా మారింది. అర్థం కాని పరిస్థితులను ఎదుర్కొంటున్నారు..

**ఉద్యోగ సంఘాలు మద్దతు ఇవ్వాలి...** గత కొన్ని రోజులుగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పోరాడుతున్న 55 టు 61 వీఆర్ఏలకు ఉద్యోగ సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ట్రెస్సా యూనియన్ నాయకులు, సిసిఎల్ఏ ఉన్నతాధికారులను కలిసి తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లకు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలకు వినతి పత్రాలను సైతం అందజేశారు. ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లేంతవరకు సహాయం అందించాలని వినతి పత్రాల ద్వారా కోరారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయానికి గురవుతున్న విధానాన్ని గుర్తించాలంటూ వినతి పత్రాలు అందజేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి తమ వంతు తగిన సలహాలు సూచనలు అందించి వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేయాలని వేడుకుంటున్నారు. రిటైర్మెంట్ కు చెరువలో ఉండి అన్యాయమైపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పిస్తే న్యాయం చేసినట్లు అవుతుందని అంటున్నారు.

## అడ్లూర్ లో పోలీసుల కళాబృందం ప్రదర్శన

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 22





కామారెడ్డి ఎస్పీ ఉత్తర్వులు మేరకు దేవునిపల్లి పిఎస్ పరిధిలోని అడ్లూరు గ్రామంలో మూఢనమ్మకాల గురించి విజ్ఞాన దర్శిని మరియు కళాబృందం పోలీస్ సిబ్బంది చేత అడ్లూరు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా విజ్ఞాన దర్శని వాళ్ళు కొన్ని కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. మూఢనమ్మకాలనేది ఒక అబూత కల్పన ప్రతీది కూడా సైన్స్ తో ముడిపడి ఉందని దీంట్లో ఎలాంటి నిజాలు లేవని వీటిని నమ్మకూడదని ప్రజలకు అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు, కామారెడ్డి రూరల్ దేవనపల్లి ఎస్సై రాజు, మాచారెడ్డి ఎస్సై అనిల్, రామారెడ్డి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బొల్లారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పిడుగు పాటు ఘటన.

## పిడుగుపాటుకు కుమారుడు మృతి.. తండ్రికి తీవ్ర గాయాలు.

### ఈ ఘటనలో గాయపడ్డ మరో మహిళ..

నాగిరెడ్డిపేట్, అక్టోబర్, 22,సూర్య క్రైమ్ న్యూస్.

ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చెట్టు పైన పిడుగు పడి, రైతు కుటుంబానికి చెందిన కుమారుడు మృతిచెందగా, తండ్రి తీవ్రంగా గాయపడిన ఘటన నాగిరెడ్డి పేట్ మండలంలోని బొల్లారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బొల్లారం గ్రామానికి చెందిన మంద వెంకటేష్ ( 25 ) అతని తండ్రి నాగభూషణం లు తమ వరి పొలాన్ని వారం రోజుల క్రితం కోసి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించారు. కాగా మంగళవారం వర్షం కురువడంతో తమ వడ్లు నానకుండా టాపర్ కప్పేందుకు వెళ్లి.వడ్ల కుప్ప పైన టాపర్లు కప్పి, వర్షం కురవడంతో సమీపంలో ఉన్న చెట్టు కిందికి వెళ్లి కూర్చున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడి చెట్టుపై పిడుగు పడడంతో. మంద వెంకటేష్ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. అతని తండ్రి నాగభూషణం తీవ్రంగా గాయ పడ్డాడు. పిడుగు పడ్డప్పుడు చెట్టు పరిసరాల్లో ఉన్న గ్రామానికి చెందిన మహిళా రైతు ధ్యానబోయిన కాశవ్వ సైతం గాయపడింది. క్షతగాత్రులను స్థానికులు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. . మృతుడు మంద వెంకటేష్ కు 8 నెలల క్రితం వివాహం జరుగగా ప్రస్తుతం మృతుడి భార్య మంద రమ్య ప్రస్తుతం ఆరు నెలల గర్భిణిగా ఉన్నట్లు స్థానికలు తెలిపారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ రాజ్ దాస్, మాజీ ఎంపీటీసి ఓర లావన్య ధర్మ వీర్, తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ధనంజయ్, తదితరులు మృతుడి కుటుంబానికి పరామర్శించారు.


చికిత్స పొందుతున్న కాశవ్వ,


మంద నాగభూషణం.


మృతుడు మంద వెంకటేష్


రోదిస్తున్న కుటుంబ సభ్యులు.

## ఎస్.సి.టి.పి.సిల స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన

## ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధు శర్మ.

ఎడపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్





ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాన్కంపేట్ గ్రామ శివారులో గల నిజామాబాద్ కమీషనరేట్ పోలీస్ శిక్షణ కేంద్రంలో స్టయిపాండరీ క్యాడెటు ట్రేయిని కానిస్టేబుల్స్ కు 9 నెలల శిక్షణ కాలంలో భాగంగా " స్పోర్ట్స్ మీట్ 2024" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధుశర్మ హజరుకావడం జరిగింది. మొదటగా ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ పరేడ్ గౌరవ వందనం స్వీకరించి, పతాకావిష్కరణ చేసి జ్యోతి ప్రజ్వాలన అనంతరం శాంతి పావురాలను ఎగురవేసి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పోలీస్ విభాగంలో విధినిర్వాహణలో క్రీడలు అనేవి ఎంతో అవసరమైనవని,అట్టి క్రీడల కోసం సమయం కేటాయించాలని, ఇక్కడ శిక్షణ పొందుతున్న సిబ్బందిలో ఎంతో మంది మంచి క్రీడాకారులు ఉన్నారని, వారు జాతీయ స్థాయిలో మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కోసం కృషి చేయాలని, ప్రస్తుతం ఈ సి.టి.సి యందు సైబరాబాద్ నుండి వచ్చిన 250 మంది ట్రెయినింగ్ తీసుకుంటున్నారని క్రమశిక్షణతో " కూడిన శిక్షణను ఇవ్వడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరికి ఆరోగ్యమే మహాబాగ్యం కోసం కృషి చేయాలని ఆమె తెలిపారు. అలాగే సి.టి.సి ప్రిన్సిపాల్ అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్) బి.కోటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి మానసిక ఉల్లాసం ఎంతో అవసరం అనియు ,ఈ క్రీడలలో గెలుపు ఓటములు అనేవి సమానంగా స్వీకరించాలని, క్రీడాకారులకు వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు తేది 22-10-2024 నుండి 23-10-2024 వరకు ఈ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముందుగా ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ వాలీబాల్ క్రీడలను ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అదనపు డి.సి.పి ( ఎల్ అండ్ ఓ ) శ్రీ జి. బస్వారెడ్డి, సి.టి.సి ఎ.సి.పి ( వైస్ ప్రిన్సిపాల్ ) శ్రీ మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి ఎస్. శ్రీనివాస్ రావ్, ఎ.ఆర్ ఎ.సి.పి నాగయ్య, బోధన్ ఎ.సి.పి పి. శ్రీనివాస్, సి.ఐ శివరాం, ఆర్.ఐ శ్రీపాల్, రిజర్వు ఇన్స్పెక్టర్, ఆర్.ఎస్.ఐలు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు..

కమ్మరపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్



కొమరం భీమ్ జయంతి ని పురస్కరించుకొని మంగళవారం రోజున కమ్మరపల్లి మండలం హాసకొత్తూర్ గ్రామ ఆదివాసీ నాయకపోడ్ కుల సంఘ సభ్యులు, ఆదివాసీ యూత్ సభ్యులు ఆదివాసీ జెండాను ఎగరవేశారు. అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి ఘనంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పెద్ది శ్రావణ్, శ్రీకాంత్, సాయికృష్ణ ,మండల అధ్యక్షులు పెద్ది నారాయణ,పెద్ది సృజన్, నవీన్, దసరత్, ప్రవీణ్, కిసాన్, మహేష్, రమేష్, మహిపాల్, సంజయ్, ప్రభాకర్ చిన్నయ్య, శ్రీనివాస్, చిరంజీవి, ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా

## విద్యార్థిని విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్





పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా మంగళా వారం ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో , మోడల్ డిగ్రీ కళాశాల లో ఎస్సై బోజ్జ మహేష్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలోపాత్ర గురించి, విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడుక గురించి పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు.

## పంచాయతీ పరిధిలోని రూములకు వేలం పాట

రెంజల్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్



రెంజల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని రూములకు 23వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రత్యేక అధికారి, మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ తెలిపారు. మంగళవారం ప్రకటనను విడుదల చేస్తూ రెంజల్ లోని గాంధీ చౌరస్తాలో గల ఉన్నటువంటి రూములకు వేలంపాటను పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు అధ్యక్షతన 23వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనవలసిన వారు 20వేల రూపాయలు డిపాజిట్ చేయాలని మరియు పంచాయతీకి ఎటువంటి బకాయి ఉండకుండా ఉండాలన్నారు. కావున వేలం పాటలలో గ్రామస్తులు పాల్గొనవచ్చు అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి.

నాగిరెడ్డిపేట్, అక్టోబర్, 22, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఉషనోళ్ల సంగయ్య మంగళవారం గుండె పోటుతో మృతి చెందగా స్థానిక మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి. భౌతిక దేహానికి నివాళులర్పించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా సారా చంద్రకళ.

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.

నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా సారా చంద్రకళ. మంగళవారం ఎన్నికైనట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ లు తెలిపారు. ఈ సందర్భంగా సారా చంద్రకళ మాట్లాడుతూ., తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కిష్టయ్య ఎల్లారెడ్డి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఇమామ్, సాయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను సన్మానించిన జిల్లా పద్మశాలి సంఘం

ఎల్లారెడ్డి, అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను జిల్లా పద్మశాలి సంఘం నాయకులు సన్మానించారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఎల్లారెడ్డి పద్మశాలి సంఘం నాయకులు దశరథం, షేర్ల వెంకటేశంలు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పుష్ప గుచ్చం అందించారు. మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ., పద్మశాలి సంఘాలకు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆయన వెంట అడ్వకేట్ తమ్మల పండరి, తమల భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధ్యక్షులు అశోక్ రెడ్డి

మోర్తాడ్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్

వరి కోతలు ప్రారంభ దశలో ఉన్నందున, రైతులు నష్టపోకుండా, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించే విదంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు బద్దం అశోక్ రెడ్డి అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం వద్ద మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అశోక్ రెడ్డి చేతుల మీదుగా డైరెక్టర్లు, రైతుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం కార్యక్రమం లో పాల్గొన్న డి సి సి బి డైరెక్టర్ మోతుక్కా భూమన్న ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగే విదంగా, దళారుల చేతిలో మోసపోకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించడం జరిగిందన్నారు. పండించిన వరి దాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల వద్దనే వరి దాన్యాన్ని అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దళారుల బారిన పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ద పెట్టి సరైన సమయం లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని భూమన్న స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం ఉపాధ్యక్షులు దడివే నవీన్, డైరెక్టర్లు ఎలాల భూంరెడ్డి, ముత్యాల లక్ష్మణ్, న్యాకపు సాయన్న, బాల మల్లేష్, కుంట అశోక్, గొర్రె సత్తెమ్మ గంగాధర్, మండల వ్యవసాయ అధికారి హరీష్, సెక్రటరీ కాశీరం, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆసుపత్రులకు చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, అక్టోబర్ 22





ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమతులకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్, చైర్మన్, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతిపాదనలను సంబంధిత అధికారులు చట్టం ప్రకారం పరిశీలించి సిఫారసు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 127 ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో 19 ప్రతిపాదనలు రాగా 17 ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చుటకు అంగీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు, ల్యాబ్ లు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ అనుమతితో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. జిల్లా కమిటీ ప్రతీ నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటుచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ని ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కానీ ఆసుపత్రులను తనిఖీ చేసి నోటీసులు జారీచేయడంతో పాటు ఫైన్ విధించాలని అన్నారు. రిజిస్టర్ అయిన ఆసుపత్రుల డాక్టర్లు మారితే వెంటనే అట్టి సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కి తెలియ జేయాలని తెలిపారు. గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యుల పేర్లు, వివరాలు తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలని, చికిత్సలకు చెల్లించు టారిఫ్ వివరాల బొర్డు ఏర్పాటుచేయాలని, ఫైర్ సేఫ్టీ, బయో వేస్ట్, తదితర వాటిని పరిశీలించాలని తెలిపారు. తనిఖీ కొరకు వచ్చే అధికారులకు సహకరించాలని, ప్రతీ నెల రిపోర్ట్స్ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్ర శేఖర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. ఏం.వి. రమణ, ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా మాత ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకలు.

- మహిళల సామూహిక కుంకుమార్చన..
- యజ్ఞ హెూమ కార్యక్రమాలు..

ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్.







ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్ మూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా మాత ఎల్లమ్మ 14వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా రేణుకా మాత ఎల్లమ్మ ఆలయంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలను గౌడ సంఘ ప్రతినిధులు ఘనంగా చేపట్టారు. ఉదయాన్నే వేద పండితుడు రాజు, ఆలయ అర్చకుడు షేర్ల సాయ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘానికి చెందిన పలువురు దంపతులు యజ్ఞ హెూమ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గౌడ సంఘానికి చెందిన మహిళ సభ్యులందరూ పాల్గొని రేణుకా మాత ఎల్లమ్మ ఆలయ ప్రధాన ద్వారం ముందర సామూహిక కుంకుమార్చన ను కన్నుల పండుగగా చేశారు. రేణుక మాత వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులతో కలిసి రేణుక మాత ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన అమ్మవారి అన్న ప్రసాదాలను భక్తులతో కలిసి వినయ్ రెడ్డి స్వీకరించారు. తరువాత గౌడ సంఘం ప్రతినిధులు వినయ్ రెడ్డిని, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ 6 వార్డ్ కౌన్సిలర్ ప్రొద్దుటూరి మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్ బండారి శాల ప్రసాద్, మామిడిపల్లి మాజీ సర్పంచ్ గడ్డం జ్యోతి మారుతీ రెడ్డి, ఎన్ వి. రవీందర్ రెడ్డి, కోటార్మూర్ గౌడ సంఘం అధ్యక్షుడు తీగల నరేందర్ గౌడ్, డైరెక్టర్లు తీగల దత్తు గౌడ్, గుర్రం వెంకట్ గౌడ్, కుంట సాగర్ గౌడ్, తీగల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం సలహాదారులు మెరుగు మహేందర్ గౌడ్, మెరుగు గంగాధర్ గౌడ్, నాగుల శ్రీధర్ గౌడ్ ,కొండ లింబాగౌడ్, కొండ నర్సాగౌడ్, షేర్ల గంగాధర్ గౌడ్ (గంగూలీ), బి. కిషోర్ గౌడ్, కొండ జనార్దన్ గౌడ్, గోరింటాల నరేష్ గౌడ్, కుంట శ్రీకాంత్ గౌడ్, కుంట కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ని కలిసిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ యాదగిరి రావు

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 22**



తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియామకమైన ప్రొఫెసర్ యాదగిరి రావు మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ప్రొఫెసర్ యాదగిరి రావు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ను సన్మానిం చారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ., తెలంగాణ విద్యార్థులు కోల్పోయిన సమయాన్ని అన్ని విధాలుగా తెలంగాణ విద్యార్థులకు ఈ సందర్భంగా సూచించారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధినిరోధక టీకాలు

**కోటగిరి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 22**

కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాల సోంపూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్, మరియు మంజుల, వి ఎల్ ఓ, సుధీర్ గౌడ్, విఏ గోపాలమిత్ర తుకారం, ఆ గ్రామ పాడి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**మాక్లూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని బొంకన్ పల్లి గ్రామంలో పశువులకు మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వైద్యురాలు ఉమామసహేర్ తెలిపారు. సుమారు 1002 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వినిత, కల్యాణి, పాషా, గంగాధర్, పుష్ప, మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్, పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

**సదాశివనగర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**



సదాశివనగర్ మండలంలోని మల్లుపేట గ్రామంలో విద్యుత్ శాఖ రైతు పొలం బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యవసాయ బోరు మోటర్ల కు పీవీసీ తో తయారుచేసిన స్టార్టర్ బాక్స్ లో వాడుకోవాలని, స్టార్టర్ బాక్స్ ల వద్ద ఎర్తింగ్ చేసుకోవాలని, ప్రతి బోరు మోటర్కు కెపాసిటర్ ను బిగించుకోవాలని, అన్ని సురక్షితమైన పద్ధతులను విధిగా పాటించాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ ఎం రమేష్ బాబు, కళ్యాణ చక్రవర్తి డివిజనల్ ఇంజనీర్, గంగాధర్ అసిస్టెంట్ ఇంజనీర్ మరియు విద్యుత్ సిబ్బంది, మల్లుపేట గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## మత్స్యకారులు మత్స్య సంపాదనను కాపాడుకోవాలి

**బిక్కనూర్, అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**





మత్స్యకారులు మత్స్య సంపాదనను కాపాడుకోవాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి పెద్ద చెరువులో మత్స్య శాఖ ద్వారా 100% రాయితీతో పంపిణీ చేసిన చేప పిల్లలను చెరువులో వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ., కుల వృత్తుల వారు తమ వృత్తులను కాపాడుకుంటూ, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో దేశం నుండి పెద్ద ఎత్తున మత్స్య సంపద విదేశాలకు ఎగుమతి అయ్యేదని, ప్రస్తుత పాలకుల వల్ల మత్స్యకారులు ఎంతో వెనుకబడిపోయారని, కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారులను ప్రభుత్వం ప్రోత్సహించి రాయితీలు అందజేసి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారులు, గ్రామ గంగపుత్ర సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుకు కన్నీళ్లు పెట్టిస్తున్న అకాల వర్షం

### పలు గ్రామాల్లో కుండపోత వర్షం

**లింగంపేట్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**





రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు రైతుకు కన్నీల్లె మిగిలిస్తుంది. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యం పూర్తిగా నానిపోయి తడిసి ముద్దౌతున్నాయి. మంగళవారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి, పరుమళ్ళ, శెట్పల్లి సంగారెడ్డి, ఎక్కపల్లి, సజ్జన్పల్లి గ్రామాల్లో మధ్యాహ్నం గంటసేపు కుండపోత వర్షం పడి రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం పూర్తిగా నానిపోయి భారీ నష్టం వాటిల్లి రైతులను అగంచేసింది. ఎలాంటి ఆంక్షలు విధించకుండా వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

## టేక్రియాల్ ఎక్స్ రోడ్లో దేవునిపల్లి పోలీసుల తనిఖీలు



**కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 22** : కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దేవునిపల్లి పిఎస్ పరిధిలోని టేక్రియల్ గ్రామ ఎక్స్ రోడ్ దగ్గర దేవనపల్లి ఎస్సై మరియు సిబ్బంది ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా నంబర్ ప్లేట్ సరిగా లేని వెహికల్స్ టాంపరింగ్ చేసినవి ఎనిమిది వాహనాలను సీజ్ చేయడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం రోజు పదిమందికి డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం జరిగింది. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదు. నడిపించే వారి పైన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడును. వాహనదారులకు విజ్ఞప్తి మీరు మీ యొక్క వాహనాన్ని బయట తీసి నడిపే క్రమంలో నెంబర్ ప్లేట్ ను కచ్చితంగా సరిచూసుకోవాలి. లేనిచో నంబర్ ప్లేటు కచ్చితంగా వేయించుకోగలరు. అదేవిధంగా వాహనం యొక్క డాక్యుమెంట్స్ కూడా మీ వెంట తీసుకొని వెళ్ళాలని అని అన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

**మాక్లూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**



రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు. మండలంలోని వేణుకిషన్ నగర్ తండా మంగళవారం రైతులకు రోడ్లపై ధాన్యం ఆరబోస్తే జరిగే ఇబ్బందులపై ఆయన అవగాహన కల్పించారు. రైతులు ధాన్యం రోడ్లపై అరబోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు జారీ పడి ప్రమాదాల బారిన పడటంతో పాటు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రైతులు పంట ధాన్యాన్ని కల్లాలు, ఆరుబయట పొలాల్లో పోసుకోవాలని సూచించారు.

## కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కు
## మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

కమ్మరపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్

కమ్మర్పల్లి మండలంలోని రైతు వేదికలో నూతనంగా కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన పాలెపు నరసయ్యను మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అలాగే మొన్నటి డీఎస్సీ ఫలితాలు నూతనంగా ఉపాధ్యాయ వృత్తి సాధించిన ఉపాధ్యాయులు రాజశేఖర్, వరుణ్, కృష్ణ మూర్తి , శేఖర్ లను మరియు ఇటీవలే ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న చీటీమేలా బాలయ్య ని కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ,, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన నరసయ్య కమ్మర్పల్లి మండలం నాగపూర్ గ్రామ వాస్తవ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక రాజకీయ ఉద్యమాలు చైతన్యవంతం చేస్తూ బహుజనులను తనదైన రీతిలో తోడుండి చైతన్యపరుస్తూ నేడు ఇంతటి పదవి చేపట్టినందుకు హార్థిక శు భాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో తాను చేపట్టిన పదవిలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అలాగే ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న బాలయ్య తన వృత్తిని ఎంతో నిబద్ధతగా నిర్వర్తిస్తూ విద్యార్థిని విద్యార్థులను ఎంతో చక్కగా తీర్చిదిద్దుతూ నేడు ఈ అవార్డుకు అర్హులు అయ్యారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం కోసం రాత్రింబవళ్లు ఎంతో కష్టపడి పేదరికానికి సైతం ఎదురొడి నేడు ఉపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న ఉ పాధ్యాయులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ., నేటి సమాజంలో ఇంతటి గౌరవం, హోదా పదవులు పొందుతున్నామంటే దానికి కారణం భారత రాజ్యాంగం మరియు బాబాసాహెబ్ సాహెబ్ అంబేద్కర్ కృషి మాత్రమేనని గుర్తు భారత రాజ్యాంగం తో సర్వ మానవాళికి ఇలాంటి హక్కులు కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కి రుణపడి ఉంటామని, అలాగే ఇంత గొప్పగా మాకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానిస్తున్నందుకు మనస్ఫూర్తిగా కమ్మర్పల్లి మండల అంబేద్కర్ యువజన సంఘానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి, సభాధ్యక్షులుగా మండల అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్, ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఆంధ్రయ్య, నిజామాబాద్ బస్ డిపో మేనేజర్ నల్ల సాయన్న, బహుజన, అంబేద్కర్ సంఘ జిల్లా నాయకులు ఇత్వార్ పేట్ లింగన్న, పి జి హెచ్ ఎం కనుక గంగాధర్, ప్రత్యేకంగా బహుజన ప్రజా గాయకుడు సింగర్ మహేందర్ తన మాట పాటతో అలరించాడు. అంబేద్కర్ యువజన సంఘ క్రియాశీల సభ్యులు నాయకులూ, సింగారి రాజేశ్వర్, ఉప సర్పంచ్ పాలపు చిన్న గంగారం, తెడ్డు రమేష్ , లయార్ పొడేటి శంకర్, మేకల శ్రీకాంత్ గుర్రం నరేష్, లెక్చరర్ సాయన్న, నరేందర్ ,మేకల క్రాంతి, అంజన్న, పాలేపు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






## వరి రైతులని ప్రభుత్వం వెంటనే అదుకోవాలి
### మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు డిమాండ్...

సదశివానగర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా సదశివానగర్ మండలంలో అకాల వర్షాలకు కోతకు వచ్చిన వరి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు ప్రభుత్వం ను కోరారు. అమర్ల బండ, సదాశివనగర్, పద్మాజివాడి గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరి శీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మి బోనస్ కోసం సన్న వడ్లు సాగు చేస్తే పకృతి కన్నెర్రవల్ల పంట నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాగైనా తమను ప్రభుత్వ ఆదుకోవాలని అన్నారు. సన్న వడ్ల పంట చేతికందే దశలో అకాల వర్షాలు దెబ్బతీశాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం, నల్గొండలో అక్కడ రైతాంగాన్ని ఆదుకునే విధంగా ఇక్కడ కూడా రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, సదాశివనగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, పద్మాజివాడి రైతుబంధు మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు వంకాయల రవి, దాకయ్య, చాకలి రాజయ్య, ముదేగామ గ్రామ బారాస అధ్యక్షుడు గంగాధర్, నర్సాపురం పరువయ్య, రవీందర్ రెడ్డి మరి కొంతమంది రైతులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

బిక్కనూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పారు. మంగళవారం మండలంలోని బంజర్ల గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు రామారావు మనవడు ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు



## సి ఎస్ సి ఆధార్ సేవ కేంద్రాన్ని
## ప్రారంభించిన అదనపు కలెక్టర్

నిజామాబాద్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్

నిజామాబాదు జిల్లా కేంద్రంలోని ఆదర్శ నగర్ లో సి ఎస్ సి ఆధార్ సేవ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) ఎస్. కిరణ్ కుమార్ ప్రారంభించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కామన్ సర్వీసు సెంటర్ ద్వారా నెలకొల్పబడిన సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నిటికి ఆధార్ ముఖ్యమని, ప్రజలు సైతం ఈ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరందు, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్లు నాగార్జున ( నార్త్ ), బాలరాజు (సౌత్ ), ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్, సిఎస్ సి జిల్లా మేనేజర్ గౌతమ్ మ్యాకల తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి.

బిక్కనూర్, అక్టోబర్ 22, సూర్య మెజార్ న్యూస్

జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయాలను ఆధునికరించి అందుబాటులోకి తీసుకురావాలని, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామే శ్వర్పల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన మద్ది చంద్రకాంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్ది చంద్రకాంత్ రెడ్డి 33 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కేటాయించిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి నాయకులు ఉన్నారు.



## సిపియం పార్టీ జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ఎన్నిక

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 22

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపియం కామారెడ్డి జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో జరిగాయి ఈ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ను ఎన్నుకున్నారు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకట్ గౌడ్, మోతీరాం, కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులుగా రవీందర్, సురేష్ గొండా, ముదాం అరుణ్, రేణుక, ఖలీల్, అజయ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి మాట్లాడుతూ., కామారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

